క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



సంతబొమ్మాళి: రాజీనామా చేసిన వలంటీర్లు

సంతబొమ్మాళి: మండలంలోని హెచ్ఎన్‌పేట సచివాలయం పరిధిలోని గ్రామ వలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాల మహాలక్ష్మి , వైఎస్సార్‌సీపీ నాయకులు పాల మహేష్, ఉప సర్పంచ్ ధనుంజయరెడ్డి, ప్రకాష్ ఉన్నారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కవిటి: రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో చేరేందుకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. రాజపురం కేంద్రంలో ప్రిన్సిపాల్ ఎం .ఈశ్వరరావు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ వెంకటరావు పర్యవేక్షణలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది.పరీక్షకు 187 మందికి 181 మంది హాజరయ్యారని సిబ్బంది తెలిపారు. ఎంఈవో ధనంజయమజ్జి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.

బెల్లుపడలో కార్డన్ సెర్చ్

- రికార్డులు లేని 12 వాహనాలు పట్టివేత



పట్టుబడిన ద్విచక్ర వాహనాలతో పోలీసు సిబ్బంది

ఇచ్ఛాపురం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ గ్రామంలో పలాస-కాశీబుగ్గ డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్‌ని పోలీసులు ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పాతనేరస్తుల గురించి ఆరా తీశారు. అనుమానితులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎటువంటి రికార్డులు లేకుండా ఉన్న 12 వాహనాలను గుర్తించారు. వీటిని స్వాధీనం చేసుకొని పట్టణ పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు, పట్టణ ఎస్సై వి.సత్యన్నారాయణ, రూరల్ ఎస్సై ఎస్. లక్ష్మణ్‌రావు, కవిటి ఎస్సై రాము ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



లచ్చయ్యకు సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని నెలవంక గ్రామానికి చెందిన దుంప లచ్చయ్య కాలుకు ఇన్ఫెక్షన్ సోకింది. దీంతో కాలును తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన లచ్చయ్య ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గ్రామస్తుల తెలుసుకున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా సంస్థ ప్రతినిధులు రూ. 11 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని లచ్చయ్య ఆదివారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 24వ తేదీన టెక్కలి రానున్న సందర్భంగా సోమవారం నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం పది గంటలకు అక్కవరం సమీపంలోని దువ్వాడ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమావేశానికి టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రతిష్ట



ప్రతిష్టకు సిద్ధమైన ఆలయం

కాశీబుగ్గ:మున్సిపాలిటీ పరిధి రైల్వే ఎల్‌సీ గేటు వద్ద నిర్మించిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయ ప్రతిష్టను సోమవారం నుంచి మూడు రోజులు నిర్వహిస్తున్నట్టు కంచి కామాక్షి స్వర్ణకార సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆదివారం తెలిపారు. మూడు రోజులపాటు భక్తులకు అన్నదానం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

పేదల సంక్షేమమే
సీఎం జగన్ అజెండా

- ఎన్నికల ప్రచారంలో టెక్కలి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్



సీతన్నపేటలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కోటబొమ్మాళి పంచాయతీలోని మంచాలపేట, సీతన్నపేట, ఉప్పరిపేట గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, సర్పంచ్ కె.సంజీవరావు, ఎంపీటీసీ సభ్యుడు కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, నాయకులు జి.నాగభూషణరావు, సుంకరి జనార్దన, అల్లు కల్యాణి, తలగాన గణపతిరావు, చింతాడ అనిరుద్రుడు, కవిటి నర్సింహులు, కె.రామరాజు, అనపాన బాలకృష్ణ, శిమ్మ అప్పన్న ఉన్నారు.

సుపరిపాలనకు మద్దతివ్వండి



పలాసపురంలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ తదితరులు

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనకు ప్రజలు మద్దతివ్వాలని ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. పలాసపురం, లక్కవరం గ్రామాల్లో ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పోలాకి రమణమూర్తి, నాయకులు పిరియా అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

పక్కాగా సీఎం సభా ఏర్పాట్లు



సభా స్థలంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న వెంకటరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ తదితరులు

టెక్కలి: టెక్కలిలో ఈ నెల 24న నిర్వహిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర సభా ఏర్పాట్లు పక్కాగా చేయాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి అన్నారు. టెక్కలి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని అక్కవరం వద్ద సీఎం సభా స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏర్పాట్లు విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. ఈ విషయంలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా సమన్వయంతో ఏర్పాట్లులో భాగస్వామ్యం కావాలని వెంకటరెడ్డి కోరారు. ఈయనతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఉన్నారు.

సంక్షేమానికి చిరునామా



ప్రధానపుట్టుగలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన సంక్షేమానికి చిరునామా అని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి అన్నారు. తలతంపర-2 సచివాలయం పరిధిలోని ప్రధానపుట్టుగ, కాకర్లపుట్టుగ, మజ్జిపుట్టుగ తదితర గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, స్థానిక సర్పంచ్ జగబంధు డొలాయి, ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహు, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యవతి పండా, జామి జయ, గోకర్ణపురం సర్పంచ్ యారడి ఆనందరావు, పలికల జయరాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దుర్గాసి ధర్మారావు, పాందూరు శ్రీధర్ ఉన్నారు.

మేలు చేసిన సర్కార్‌కు అండగా నిలవాలి



ప్రతాపవిశ్వనాథపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కోట్టిపల్లిలో ప్రచారం చేస్తున్న జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం తదితరులు

నందిగాం: ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పార్టీ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ప్రతాప విశ్వనాథపురం, బడబంద, కోటిపల్లి, కొటియాకొండపేట తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపటారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన మేలును చూసి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు కణితి నారాయణమూర్తి, కణితి క్రాంతికుమార్, చిట్టిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, చిన్ని జోగారావు, పిన్నింటి అజిత్‌కుమార్, అట్టాడ సీతారాం, బెండి సన్యాసి, బలిడే గోవిందరావు ఉన్నారు.

తిలక్, దువ్వాడలను గెలిపించండి



నర్సిపురంలో ప్రచారం చేస్తున్న కాయల వెంకటరెడ్డి, ఎంపీపీ శ్రీరామ్మూర్తి తదితరులు

నందిగాం: రానున్న ఎన్నికల్లో ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి అన్నారు. నర్సిపురం, దేవళభద్ర, దిమిలాడ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. గడచిన ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, సర్పంచ్ పి.లక్ష్మణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జె.జయరాం, నాయకులు కె.బాలకృష్ణ, వై.చక్రవర్తి, పి.రమేష్, టి.ఫాల్గుణరావు, కె.నారాయణమూర్తి, పి.మోహన్‌రావు, ఎస్.బైరాగి, ఆర్.కూర్మారావు, ఎ.విష్ణు, చిన్ని జోగారావు, బి.మోహన్‌రావు, పి.అప్పారావు, ఎన్.పాపారావు, ఆర్.డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

- ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ
- పార్టీ శ్రేణులు, రాజీనామా చేసిన వలంటీర్లతో సమావేశం



హాజరైన నాయకులు, రాజీనామా చేసిన వలంటీర్లు

కవిటి: సంక్షేమ సారథి..ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ పిలుపునిచ్చారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ప్రధాన అంశాలుగా జనరంజకపాలన అందించిన జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే మనందరి అజెండా అని అన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతాడ రవి సమక్షంలో పార్టీ శ్రేణులు, రాజీనామా చేసిన గ్రామవలంటీర్లతో కవిటిలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే మన ఎన్నికల ప్రచార అస్త్రాలని చెప్పారు. కులం, మతం, ప్రాంతం, వర్గం, రాజకీయకుతంత్రాలు లేకుండా పారదర్శక పాలన అందించిన విషయాన్ని ప్రజలు గమనించారన్నారు. త్వరలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఐదేళ్లలో ప్రతి ఇంటికీ ఏవిధమైన లబ్ధిచేకూరిందో రాజీనామా చేసిన వలంటీర్లు, గృహసారథులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ.. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌లను ఫ్యాను గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వడమే మనందరిముందున్న కర్తవ్యంగా గుర్తించాలని అన్నారు. రెండోసారి జగనన్ను సీఎంగా గెలిపించుకోవడం ద్వారా బీసీ వర్గాలకు చట్టసభల్లో స్థానం, స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు సముచిత పదవులు మళ్లీ దక్కుతాయన్న వాస్తవాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు గుర్తించుకోవాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, నర్తు నరేంద్ర యాదవ్, దేవరాజ్ సాహు, ఏఎంసీ వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, పూడి లక్ష్మణరావు, వై.అశోక్, పులకల శ్రీరాములు, కాయ భీమసేన్, పాండవ శేఖర్, రజని కుమార్ దోళాయి పాల్గొన్నారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

కోటబొమ్మాళి: టెక్కలిలో ఈ నెల 24వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బస్ యాత్రతో పాటు మనమంతా సిద్ధం మగింపు సభను జయప్రదం చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణికి మల్లయ్య, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు కోరారు. కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో సీఎం జగన్ చేపట్టిన బస్ యాత్ర ముగింపు సభ టెక్కలిలో జరుగుతున్నందున ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతారని.. వారికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. మండల విప్ బొడ్డు అప్పన్న, సర్పంచ్‌లు ఎస్.వి.రమణమూర్తి, తలగాన గణపతిరావు ఉన్నారు.

నేడు మంత్రి అప్పలరాజు నామినేషన్

కాశీబుగ్గ: పలాస అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం నామినేషన్ వేయనున్నారు. ఈ విషయాన్ని తన క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ పాతజాతీయ రహదారికి సమీపంలో ఉన్న రైల్వే రథయాత్ర మైదానం నుంచి పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జీడితోట దగ్ధం



కాలిపోయిన చెట్లు

సంతబొమ్మాళి: మండలంలోని హెచ్.ఎన్.పేట పంచాయతీ సీతారాంపురంలో ఆదివారం జీడితోట దగ్ధమైంది. సుమారు ఎకార విస్తీర్ణంలో చెట్లు కాలిపోగా లక్ష రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పంట చేతికి వచ్చిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తోటను కాల్చివేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తోట యజమాని డబ్బీరు రామారావు తెలిపారు.

విజయమే లక్ష్యంగా పని చేయాలి

- ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు పని చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలోని ఆర్‌జే ఫంక్షన్‌హాల్‌లో సాయిరాజ్ అధ్యక్షతన మండలం, మున్సిపాలిటీలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, గత టీడీపీ ప్రభుత్వాల పాలనలో ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించేందుకు సైనికుల్లా పని చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ చిట్టిబాబు, పార్టీ నాయకులు నీలయ్య, పట్టణ, మండల అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ పట్టణ, మండల అధ్యక్షులు సాలిన డిల్లి, ఆశి పురుషోత్తం, ముఖ్యనాయకులు కారింగి మోహన్‌రావు, పిలక సంతు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఊరంతా తోడు



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

టెక్కలి రూరల్: సంతబొమ్మాళి మండలం చిన్న కోవిరిపేట గ్రామానికి చెందిన పొన్నాడ రాజు అనే వ్యక్తి సౌదీ అరేబియాలో శనివారం మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబానికి ఉమిలాడ గ్రామానికి చెందిన ప్రజలంతా కలిసి రూ.లక్ష13వేలు పోగు చేసి అందజేశారు. రాజు సౌదీ అరేబియాలో పని చేస్తూ ఆరోగ్య సమస్యతో మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు చెల్లెళ్లు, గుండె ఆపరేషన్ అయిన తండ్రి ఉన్నా రు. కుటుంబమంతా రాజుపైనే ఆధార పడి బతుకుతోంది. ఆయన చనిపోవడంతో వారంతా దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దీంతో గ్రామస్తులంతా కలిసి రూ. 1లక్ష 13వేలు అందజేశారు. అయితే ఇంతవరకు అతడి మృతదేహం సైతం స్వగ్రామానికి చేరుకోలేదు.

అమ్మో.. ఎలుగు

- బెంబేలెత్తిస్తున్న భల్లూకాల సంచారం
- టి.గడూరు పరిసర అలయంలో ఎలుగు తిష్ట
- వణుకుతున్న ఉద్దాన ప్రజలు



టి.గడూరు ఆలయంలో తిష్ట వేసిన ఎలుగు

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన ప్రాంతంలో ఎలుగుబంట్లు దడ పుట్టిస్తున్నాయి. మండలంలో గల గరుడబద్ర పంచాయతీ పరిధి తర్లా గడూరు పరిసర జీడి తోటలో ఉన్న మంకినమ్మ ఆలయంలోకి ఆదివారం ఉదయం ఎలుగు ప్రవేశించి తిష్ట వేసింది. జీడి పిక్కల సేకరణకు జీడి తోటకు వెళ్లిన రైతులు ఎలుగును చూసి ప్రాణభయంతో పరుగులు తీశారు. అటవీ శాఖాధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడకూడదని హెచ్చరిస్తూ అక్కడ నుంచి జనాన్ని వెళ్లగొట్టారు. అయితే ఎలుగు దాదాపు సాయంత్రం వరకు ఆలయంలోనే తిష్ట వేసింది. ఎలుగు కదలికలను స్థానిక సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావుతో కలిసి అటవీశాఖాధికారులు గమనిస్తూ ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించారు. చివరిగా ఆలయం బయటకు వచ్చిన ఎలుగు సాయంత్రం 3 గంటల సమయంలో జీడి తోటల వెంబడి నడుచుకుంటూ వెళ్లిపోయింది. నిత్యం ఎలుగులు సంచరిస్తుండటంతో జీడి పిక్కల సేకరణకు తోటలకు వెళ్తున్న ఉద్దాన రైతులు భయాందోళన చెందుతున్నారు. మెట్టూరు సముద్ర తీరం రోడ్డులో మరో ఎలుగు అదే రోజు ఉదయం హల్‌చల్ చేసింది. జీడి తోటలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖాధికారి ఐ.రాము తెలిపారు. జీడి తోటల్లో ఉన్న ఆలయాల్లో కొద్ది రోజులు పాటు దీపారాధన చేయరాదని, నైవేద్యం లాంటి పదార్థాలు పెట్టరాదని సూచించారు.

కాశీబుగ్గ: మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన రాంపురం పంచాయతీ టి.గంగువాడ గ్రామంలో చిత్తధనరాజు అనే రైతుపై శనివారం ఎలుగుబంటి దాడి చేసింది. జీడితోటల్లో పిక్కలు ఏరుతుండగా, ఒక్కసారిగా ఎలుగు ధనరాజుపై దాడి దిగింది. ఆయన ఆత్మ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు పక్కనే ఉన్న భార్య మోహిని కేకలు వేయడంతో ఎలుగు పారిపోయింది. తీవ్ర గాయాల పాలైన బాధితుడిని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. ఆదివారం నాటికి ఆ రైతు తేరుకోవడంతో పరిసర ప్రాంతీయులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



వైభవ వేంకటేశ్వర స్వామి విగ్రహం



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తజనం



వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

టెక్కలి రూరల్: స్థానిక వైఎస్సార్ జంక్షన్ సమీపంలోని పట్టు మహాదేవి కోనేరు గట్టుపై గల అలివేలు మంగ, గోదాదేవి సమేత వైభవ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. అలయం ముందు ధ్వజస్తంభం ఏర్పాటుతో పాటు కళావాహన, ధేను దర్శనం , దర్పన దర్శనం, మంగళాశాసనము, శాంతి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి నిజరూప దర్శనం చేశారు. పార్వతీపురంలోని శ్రీవిద్య పర్వ మంగళదేవి పీఠ వ్యవస్థాపకులు మురపాక కాళిదాసుశర్మచే ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. సాయంత్రం అలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శన అలరించింది.